ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
జగిత్యాల
జిల్లా వార్తలు
5★★
మంగళవారం 23 జనవరి 2024



నిబంధనలు గాలికి..



జగిత్యాల, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): పెట్రోలు బంకుల్లో నిబంధనలు అమలు కావడం లేదు. బంకుల్లో వినియోగదారులకు కల్పించాల్సిన సౌక ర్యాలను నిర్వాహకులు పట్టించుకోవడం లేదు. అధికారుల పర్యవేక్షణ లోపం కారణంగా బంకు యజమానులు ఆడింది ఆట పాడింది పాటగా తయారైంది. యేడాదిలో నిర్ణీత రోజుల్లో సివిల్ సప్లయి శాఖ అధికారులు బంకులను సందర్శించి నిబంధనల అమలును పరిశీలించాల్సి ఉన్నప్పటికీ నామమాత్రంగా తయారైంది పరిస్థితి. అదనపు ఆదాయాలకు ఆశ పడిన అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారు. రిజిస్టర్లలో మాత్రం తనిఖీలు చేసినట్లు రికార్డులు సృష్టిస్తున్నారు. దీంతో వినియోగదారులకు కల్పించాల్సిన వసతులను బంకు నిర్వాహకులు గాలిలో కలుపుతున్నారు.

జిల్లాలో 105కి పైగా పెట్రోలు బంకులు..

జిల్లా వ్యాప్తంగా సుమారు 105కి పైగా పెట్రోలు బంకులున్నట్లు సివిల్ సప్లయి శాఖ అధికారులు అంటున్నారు. అధికశాతం బంకుల్లో నిబంధన లను పాటించడంలో యజమానులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. కొన్ని నెలలుగా పెట్రోల్, డిజిల్ ధరలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విధించే పన్నుల విషయమై తీవ్రమైన చర్చ నడుస్తోంది. ప్రతి లీటరుపై వ్యాట్ రూపంలో చెల్లిస్తున్న రుసుముతో బంకుల్లో వినియోగదారులకు కల్పించాల్సిన సౌకర్యాల గురించి చర్చలు చోటుచేసుకుంటున్నాయి. కొన్ని సందర్భాల్లో ఒకరి ద్దరు నిబంధనల పేరుతో ప్రశ్నిస్తే నిర్వాహకులు నిర్లక్ష్యంగా సమాధానం చెప్పడం తెలిసిందే. బంకుల వద్ద వినియోగదారులకు కొన్ని ఖచ్చితమైన సౌకర్యాలు కల్పించాల్సి ఉంటుంది. ఇవి ఏ పెట్రోలు పంపు లోనైనా అందించకపోతే ఫిర్యాదు చేయాల్సి ఉన్నా వినియోగదారులకు మామూలుగా తీసుకుంటున్నారు. ఫలితంగా బంకు యజమానులదే ఇష్టారాజ్యంగా కొనసాగతోంది.

స్వచ్ఛమైన తాగునీరు...

పెట్రోల్ పంపుల వద్ద స్వచ్ఛమైన తాగునీటి వసతి ఉండాలి. ఇందు కోసం పంపు డీలర్ ఆర్వో యంత్రం, వాటర్ కూలర్, వాటర్ కనెక్షన్ స్వయంగా పొందాలి. ఏ పంపులోనైనా తాగునీటి వసతి సౌకర్యం లేకపోతే చమురు మార్కెటింగ్ సంస్థకు ఫిర్యాదు చేసే అవకాశాలున్నాయి. అయితే జిల్లాలో అధిక శాతం పెట్రోలు బంకుల్లో స్వచ్ఛమైన తాగునీరు లభిం చడం లేదన్న ఆరోపణలున్నాయి.

మూత్రశాలలు, మరుగుదొడ్లు..

స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా అన్ని పెట్రోలు, డిజిల్ బంకుల్లో వాహనదారులు, ప్రజల సౌకర్యార్థం శుభ్రతతో కూడిన మూత్రశాలలు, మరుగుదొడ్లు ఉంచాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశించింది. పలుచోట్ల వీటిని ఏర్పాటు చేసిన వినియోగించేందుకు నిర్వాహకులు అనుమతులు ఇవ్వడం లేదు. బంకుల్లో ఇలాంటి సౌకర్యాలు లేకుంటే చమురు సంస్థలకు ఫిర్యాదు చేయవచ్చును. లీటరు పెట్రోలు లేదా డిజిల్ కొనుగోలు చేస్తే అందులో మనం బంక్‌లకు 4 నుంచి 6 పైసలు మరుగుదొడ్లు, మూత్రశాలల నిర్వహణకు చెల్లిస్తున్నాం.

ఉచితంగా గాలి నింపాల్సిందే...

వాహన టైర్లలో గాలి నింపడానికి, గాలి శాతం తనిఖీ చేసుకోవడానికి అనువుగా బంకుల్లో కచ్చితంగా యంత్రాన్ని అందుబాటులో ఉంచాలి. గాలి నింపేందుకు కూడా ఓ వ్యక్తిని అందుబాటులో ఉంచాలి. ఈ సౌకర్యం పూర్తిగా ఉచితంగా పొందొ చ్చు. బంకుల్లో పెట్రోలు, డీజిల్ కొనుగోలు చేయకున్నా వాహనదారులు కోరితే టైర్లలో గాలి తనిఖీ చేయాలి. ఇటీవల కాలంలో వాహనాల టైర్లలో గాలికి ప్రత్యామ్నాయంగా నైట్రోజన్ నింపుతున్నారు. ట్యూబ్‌లెస్ టైర్లు వస్తున్నాయి. వాటిలో నైట్రోజన్ నింపాలి. కానీ చాలా పంపుల్లో గాలి నింపడం లేదన్న ఆరోపణలున్నాయి. కొన్ని బంకుల వద్ద గాలి నింపుతున్నప్పటికీ అదనంగా డబ్బులు వసూలు చేస్తున్నారన్న ఆరోపణలున్నాయి.

కనిపించని ఫిల్టర్ పేపర్లు...

పెట్రోలు, డిజిల్ నాణ్యత, ప్రమాణాలను తెలుసుకునే హక్కు వినియోగదారులకు ఉంటుంది. అందుకు ఫిల్టర్ పేపర్లు పరీక్షించుకునే హక్కు వినియోగదారులకు ఉంటుంది. అదేవిధంగా లీటరుకు పెట్రోలు తక్కువగా వస్తుందనే అనుమానం వచ్చినా కూడా పరీక్షించుకోవచ్చు. ఇందుకు అనుగుణంగా ఫిల్టర్ పేపర్లను అందుబాటులో ఉంచాల్సి ఉన్నా వాటి జాడ కనిపించడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

సంస్థ పేరు, సంప్రదింపు వివరాలు...

పెట్రోలు బంకుల్లో సంస్థ పేరు, యజమాని పేరు, సంప్రదింపుల నంబర్లు కచ్చితంగా ఏర్పాటు చేయాలి. పంపు యజమాని వాటిని ప్రజలకు కనిపించే విధంగా బంకుల ఎదుట ఏర్పాటు చేయాలి. బంకు లు తెరిచే, మూసివేసే వేళలు తప్పనిసరిగా రాసి ఉంచాలి. పెట్రోలు, డిజిల్ తీసుకున్న తరువాత వినియోగదారులు వాటికి సంబంధించిన బిల్లులు తప్పనిసరిగా పొందాలి. ఇందుకు యజమానులు నిరాకరిస్తే ఫిర్యాదు చేసే అవకాశాన్ని కల్పించాల్సి ఉంటుంది.

ప్రథమ చికిత్స కిట్టు...

ప్రథమ చికిత్స కిట్ సౌకర్యం ప్రతీ బంకు వద్ద ఉండాలి. ప్రజలకు అవసరమైనప్పుడు వాటిని ఉపయోగించుకునే వీలుంటుంది. ఈ ప్రథమ చికిత్స పెట్టెలో ప్రాథమిక మందులు ఉండాలి. దీంతో పాటు అన్ని మందులపై గడువు తేదీ కూడా రాసి ఉండాలి. యజమానులు ప్రథమ చికిత్స ఇవ్వడానికి నిరాకరిస్తే లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేయడానికి వీలు కల్పించాలి. బంకుల్లో ప్రథమ చికిత్స బాక్స్‌లు కనుమరుగయ్యాయి.

ఫిర్యాదు పెట్టె తప్పనిసరి...

ప్రతి బంకులో ఫిర్యాదు పెట్టె లేదా రిజిష్టరును అందు బాటులో ఉంచాలి. అందులో వినియోగదారులు తమ ఫిర్యాదులను నమోదు చేయడానికి వీలు కల్పించాలి. అయితే పలు బంకుల్లో రిజిస్టరు గానీ, ఫిర్యాదుల పెట్టె కానీ కనిపించడం లేదని వినియోగదారులు అంటున్నారు. అధికారుల తనిఖీల సమయంలో మినహా ఫిర్యాదు పెట్టెలను అందుబాటులో ఉంచడం లేదన్న విమర్శలున్నాయి.

ఫిర్యాదులకు ఇలా సంప్రదించాలి...

పెట్రోలు బంకుల్లో వినియోగదారులకు అందించాల్సిన సౌకర్యాలను నిర్వాహకులు విస్మరిస్తే సెంట్రలైజ్డ్ పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్ అండ్ మానిటరింగ్ సిస్టమ్ పోర్టల్‌లో సంబంధిత వెబ్‌సైట్‌ను సంప్రదిం చడం ద్వారా ఫిర్యాదు చేయవచ్చును. బంకులో ఖచ్చితంగా ఉండాల్సిన ఫిర్యాదు రిజిస్టరులో లిఖిత పూర్వ కంగా ఫిర్యాదు నమోదు చేయాలి. లేదంటే సం బంధిత చమురు సంస్థ సేల్స్ మేనేజర్ పేరు, చరవాణి నంబర్లకు ఫోన్‌ద్వారా ఫిర్యాదు చేయవచ్చు ను. ఇవన్నీ అందుబాటులో లేకుంటే సంబంధిత తహసీల్దారు కార్యాలయంలో ఫిర్యాదు చేసే అవకాశాలున్నాయి. వినియోగదారులు చైతన్యమైతేనే నిబంధనలు ఖచ్చితంగా అమలు అయ్యే అవకాశాలుంటాయన్న అభిప్రాయాలు వినిపిస్తున్నాయి.

ప్రజావాణితో సమస్యల సత్వర పరిష్కారం

అదనపు కలెక్టర్ బీఎస్ లత


దరఖాస్తుదారులతో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్

జగిత్యాల, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): ప్రజావాణితో సమస్యల సత్వర పరిష్కారం సాధ్యమవుతుందని జిల్లా అదనపు కలెక్టర్ బీఎస్ లత, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దివాకర అన్నారు. సోమవారం పట్టణంలోని సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి వారు హాజరై దరఖాస్తులను స్వీకరించారు. ప్రజావాణి కార్యక్రమానికి జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి వచ్చిన 11 మంది నుంచి వివిధ సమస్యలపై దరఖాస్తులను స్వీకరించారు. కార్యక్రమంలో ఆర్డీవోలు నరసింహమూర్తి, రాజేశ్వర్, ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ శ్రీని వాస్, జడ్పీ సీఈవో రఘువరన్ పాల్గొన్నారు.

పోలీసులు వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి

అదనపు ఎస్పీ ప్రభాకర్ రావు

జగిత్యాల టౌన్, జనవరి 22: పోలీసులు వృత్తి నైపుణ్యాన్ని మరింత పెంపొందించుకోవాలని జిల్లా అదనపు ఎస్పీ ప్రభాకర్ రావు అన్నారు. జిల్లా సాయుధ దళ పోలీసుల వార్షిక మొబిలైజేషన్ కార్యక్రమాన్ని సోమవారం పోలీస్ ప్రధాన కార్యాలయంలో అదనపు ఎస్పీ ప్రారంభించి మాట్లాడారు. పోలీస్ శాఖలో ఏఆర్ విభాగం చాలా కీలకమైందన్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ప్రత్యక్షంగా, పరోక్షంగా ఏఆర్ విభాగం పోలీసులు ఎంతగానో కృషి చేస్తున్నారన్నారు. వార్షిక మొబిలైజేషన్ కార్యక్రమాన్ని ప్రతి సంవత్సరంకోసారి నిర్వహిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో పోలీసులకు రెండు వారాల పాటు విధులు, బాధ్యతలపై శిక్షణ ఇవ్వనున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ భీం రావ్, ఆర్ఐలు జానీమియా, వేణు ఉన్నారు.

గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తా : ఎమ్మెల్యే


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సత్యం

కొడిమ్యాల, జనవరి 22 : మారుమూల గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తానని చొప్పదండి ఎమ్మెల్యే డాక్టర్ మేడిపల్లి సత్యం అన్నారు. సోమవారం సాయంత్రం మండలంలోని రాంసాగర్ గ్రామంలో 20 లక్షల రూపాయలతో నిర్మించిన నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ హిమ్మతురావుపేట, రాంసాగర్, డబ్బుతిమ్మయ్యపల్లి గ్రామాలకు సాగు నీరు అందించడానికి చర్యలు తీసుకుంటానన్నారు. కొండగట్టు బస్సు ప్రమాద బాధితులకు అండగా ఉంటానన్నారు. అనంతరంగ్రామంలోని రామలింగేశ్వర ఆలయంలో పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ ప్రశాంతి, గ్రామ సర్పంచు మాధవిగం గారావు, ఎంపీటీసీ జగన్‌మొహన్‌రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నారాయణ గౌడ్, ఎంపీడీవో పద్మజరాణి, పీఆర్ ఏఈఈ చంద్రశేఖర్, ఎంపీవో ప్రవీణ్, తిప్పయ్యపల్లి గ్రామ నాయకుడు మల్లేశంయాదవ్ పాల్గొన్నారు.

మోతె గ్రామ అభివృద్ధికి నిరంతర కృషి : ఎమ్మెల్యే


గ్రామపంచాయతీ భవనం ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, జడ్పీచైర్‌పర్సన్

జగిత్యాలరూరల్, జనవరి 22 : మోతె గ్రామపంచాయతీ అభివృద్ధికి నిరంతర కృషి చేస్తామని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్, ఎమ్మెల్సీ టి. జీవన్‌రెడ్డి, జడ్పీచైర్‌పర్సన్ దావ వసంతసురేష్ అన్నారు. ఎంఎన్ ఆర్ఈజీఎస్ నిధులు రూ. 20 లక్షలతో నిర్మించిన మోతె నూతన గ్రామపంచాయతీ భవనాన్ని ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ జడ్పీచైర్‌పర్సన్ సోమవారం ప్రారంభించారు. అంతకు ముందు గ్రామంలో గల హన్‌మాన్ ఆలయంలో నిర్వహించిన రాముడి ప్రాణప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేకపూజలు నిర్వహించారు. గత ప్రభుత్వంలో గృహలక్ష్మీ ద్వారా ప్రొసీడింగ్స్ పొంది నిర్మాణాలు ప్రారంభించిన వారికి మొదట ప్రాధాన్యం ఇవ్వాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కోరారు. ఎమ్మె ల్సీ జీవన్‌రెడ్డి మాట్లాడుతూ కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇల్లు లేని నిరుపేదలకు రూ. 5 లక్షలతో నిర్మాణం చేపడుతామని ఆరు గ్యారంటీలలో పేర్కొన్నామని తెలిపారు. మత్స్యకారుల సహకార సంఘానికి నేరుగా వారి ఖాతాల్లో డబ్బులువేసే విధంగా ప్రభుత్వం ఆలోచన చేస్తుందని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పేర్కొన్నారు. జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత మాట్లాడుతూ జగిత్యాల నియోజకవర్గంలో నూతన గ్రామపంచాయతీల ఏర్పాటుకు ఎమ్మెల్యే చేసిన కృషి అభినందనీయమన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గ్రామసర్పంచుల బాధ్యతలు పెంచి అనేక కార్యక్రమాలను అమలు చేశారని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో డీఆర్‌డీవో నరేష్, జగిత్యాల ఎంపీపీ ములాసపు లక్ష్మీ, జడ్పీటీసీ సంగెపు మహేష్ సర్పంచ్ సురకంటిస్వప్నరాజేశ్వర్‌రెడ్డి, ఎంపీటీసీ రొక్కం రాజశేఖర్‌రెడ్డి, ఎంపీడీవో శైలజారాణి, ఎంపీవో సలీం, వార్డుసభ్యులు, అధికారులు, ప్రజాప్రతినిధు లు పాల్గొన్నారు.

ప్రతీ వ్యక్తి ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలి

ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్


బైక్ ర్యాలీని ప్రారంభిస్తున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్

ధర్మపురి, జనవరి 22: ప్రతి వ్యక్తి ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ అన్నారు. అయోధ్యలో బలరాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ఠాపన సందర్భంగా నియోజకవర్గ కేంద్రంలో హిందూ ఐక్య వేదిక కన్వీనర్ గాజు భాస్కర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బైక్ ర్యాలీని సోమవారం ఆయన జెండా ఊపి ప్రారంభించారు. దారి పొడవుగా హిందూ ఐక్య వేదిక సభ్యులు జై శ్రీరామ్ అంటూ నినాదాలు చేశారు. అనంతరం శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయాన్ని సభ్యులతో కలిసి ఆయన సందర్శించి, ప్రత్యేక పూజలు చేసి స్వామి వారిని దర్శనం చేసుకున్నారు. లక్ష్మణ్‌కుమార్ మాట్లాడుతూ హిందూ ఐక్య వేదిక ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ బైక్ ర్యాలీలో పాల్గొనడం తనకు ఆనందంగా ఉందన్నారు. ధర్మపురి క్షేత్రాన్ని టెంపుల్ సిటీగా అభివృద్ధి చేస్తామన్నారు. క్షేత్ర సమీపంలో గల శ్రీ అక్కపెల్లి రాజ రాజేశ్వర స్వామి ఆలయంలో భజనలు నిర్వహించారు.

స్థానిక ఆంగ్లోవేదిక్, శ్రీ వాణి విద్యాలయం విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ధర్మపురి మున్సిపల్ చైర్‌పర్సన్ సంగి సత్యమ్మ, టీపీసీసీ సభ్యులు సంగనభట్ల దినేష్, హిందూ ఐక్య వేదిక కన్వీనర్ గాజు భాస్కర్, పిల్లి శ్రీనివాస్, లక్ష్మణ్, గంగారం, లవణ్, లక్ష్మీనరహరి, సంగి నర్సయ్య, రాజన్న, సురేందర్, రాజమల్లయ్య, తిరుమన్‌దాసు సత్యనా రాయణ, శ్రీనివాస్, ప్రసాద్, శ్రీనివాస్, సుముఖ్, శ్రావణ్, అశోక్, మూర్తి పాల్గొన్నారు.

రామనామ జపంతో మార్మోగిన ఆలయాలు

జగిత్యాల టౌన్ : బాల రాముని విగ్రహ ప్రతిష్ఠ పర్వదినాన్ని జిల్లా కేంద్రంలో సోమవారం భక్తులు వైభవంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా అన్ని ఆలయాలు ఉదయం నుంచే భక్తుల రామనామ జపంతో మార్మోగాయి. అయోధ్య రామ మందిరంలో బాల రాముని విగ్రహ ప్రతిష్ఠ వేడుకలను బారీ స్క్రీన్‌ల ద్వారా తిలకించారు. ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి దంప తులు, ఎమ్మెల్యే సంజయ్‌కుమార్, జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు బోగ శ్రావణితో పాటు నాయకులు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించా రు. పట్టణంలోని పలు వీధుల్లో శ్రీ సీతారామచంద్ర, ఆంజనేయ స్వామి విగ్రహాలను ప్రత్యేక వాహనాల్లో ఆలకరించి డప్పు, చప్పుల్లతో శోభాయాత్ర నిర్వహించగా మహిళలు మంగళహారతులతో స్వాగతం పలుకగా, యువతులు కోలాటాలతో సందడి చేశారు. చిన్నారులు సాంస్కృతిక ప్రదర్శనలతో పాటు వివిధ వేషాధరణలతో ఆకట్టుకున్నారు. మహిళలు రాత్రి వేళలో తమ ఇళ్ల ముందు ఐదు దీపాలను వెలగించి అయోధ్య రామ మందిర నిర్మాణంపై భక్తిని చాటు కున్నారు.


జగిత్యాలలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్సీ దంపతులు, ఎమ్మెల్యే సంజయ్ కుమార్


ఆంజనేయస్వామి ఆలయంలో పూజలు చేస్తున్న జడ్పీచైర్‌పర్సన్ వసంతసురేష్

జగిత్యాలరూరల్: అయోధ్య శ్రీరామ మందిర భవ్యక్షేత్రం ప్రారంభోత్సవం సందర్భంగా జడ్పీచైర్‌పర్సన్ దావ వసంతసురేష్ తమ స్వగ్రామం తిప్పన్నపేట గ్రామంలోని ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. జగిత్యాల పట్టణంలోని ధరూర్ క్యాంపు కార్యాలయంలో గల కోదండ రామాలయంలో స్వామివారిని దర్శించు కొని కల్యాణమహోత్సవంలో పాల్గొన్నారు. జడ్పీచైర్‌పర్సన్ మాట్లాడుతూ శ్రీరాములవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఎల్లప్పుడు ఉండాలని కోరారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ ములాసపు లక్ష్మీ, సర్పంచ్ రౌతు జయ, వార్డుసభ్యురాలు నీరటి లోలక్ష్మీ, వార్డుసభ్యులు సతీష్, బీఆర్ఎస్‌గ్రామశాఖ అధ్యక్షుడు మహేష్, ఆలయకమిటీసభ్యులు పాల్గొన్నారు.

రానున్న ఎన్నికల్లో బీజేపీ పతనం ఖాయం

● ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ● జగిత్యాలలో కొవ్వొత్తుల ర్యాలీ


కొవ్వొత్తులతో నిరసన ర్యాలీ నిర్వహిస్తున్న ఎమ్మెల్సీ, నాయకులు

జగిత్యాల టౌన్, జనవరి 22 : రానున్న ఎన్నికల్లో బీజేపీ పతనం ఖాయమని, తెలంగాణలో వచ్చిన ఫలితాల మాదిరే దేశ వ్యాప్తంగా వస్తాయని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. భారత్ జోడో న్యాయ్ యాత్ర నిర్వహిస్తున్న ఏఐసీసీ అధ్యక్షుడు రాహుల్ గాంధీపై కొంత మంది దుండగులు రాళ్లతో దాడులు చేస్తూ అడ్డుకునే ప్రయత్నం చేయడాన్ని నిరసిస్తూ జిల్లా కేంద్రంలో సోమవారం రాత్రి జీవన్‌రెడ్డి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఇందిరాభవన్ నుంచి తహసీల్ చౌరస్తా వరకు కొవ్వొత్తులు వెలిగించి నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం జీవన్‌రెడ్డి మాట్లాడుతూ కుల మతాల పేరిట బీజేపీ చిచ్చుపెడుతోందని మండిపడ్డారు. బీజేపీ నాయకులు రాహుల్ గాంధీని అడ్డుకోవడం దుచ్చర్య అని, దాడిని పూర్తిగా ఖండిస్తున్నామన్నారు. శ్రీరామ చంద్రుని పట్ల భక్తి, విశ్వాసాలు ఉంటే ఆ పాలనను తలపించేలా మోదీ వ్యవహరించాలన్నారు. పెట్రోల్, డిజీల్ ధరలను పెంచి సామాన్యుల నడ్డి విరుస్తూ అంబాని. ఆదాని ఇండ్లలో దీపాలు వెలిగిస్తున్న వ్యక్తి మోదీ అని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యుడు, మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం, పీసీసీ కార్యదర్శి బండ శంకర్, మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు విజయ లక్ష్మి దేవేందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు కొత్త మోహన్, నాయకులు కమటాల శ్రీనివాస్, దుర్గయ్య, రాజేందర్, రమేష్ రావు, మన్సూర్, నేహాల్, మధు, రజనీ కాంత్, రఘువీర్ ఉన్నారు.

ధర్మపురిలో కొవ్వొత్తుల ర్యాలీ

ధర్మపురి : ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్రకు ఆటంకం కల్పించడం పట్ల మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం రాత్రి కొవ్వొత్తులతో నిరసన ర్యాలీ చేపట్టారు. బీజేపీ ప్రభుత్వం కాంగ్రెస్ పట్ల అనుసరిస్తున్న వైఖరిని తీవ్రంగా ఖండించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు సంగనభట్ల దినేష్, మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు వేముల రాజేశ్, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు ప్రసాద్ శ్రీనివాస్, లక్ష్మణ్ పాల్గొన్నారు.



రాయికల్ పట్టణంలోని తాటిపాముల రిషి భాగాదిత్య అట్ట ముక్కలతో అయోధ్య రామమందిరం నమూనాను తయారు చేసి అబ్బురపరిచాడు. పట్టణంలోని విజడమ్ హైస్కూల్‌లో 8వ తరగతి చదువుతున్న రిషి రెండు రోజుల పాటు శ్రమించి రామ మందిరం నమూనాను రూపొందించారు. -రాయికల్

ఉచిత నేత్ర వైద్య శిబిరం

రాయికల్, జనవరి 22: రాయికల్ పట్టణ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. శస్త్ర చికిత్స అవసరం ఉన్న 40 మందిని ఎంపిక చేసి కరీంనగర్ రేకుర్తి కంటి వైద్యశాలకు తరలించారు. మున్సిపల్ చైర్మన్ మోర హన్మాండ్లు, జడ్‌సీ కాటిపెల్లి రాంరెడ్డి, డీసీ రమేష్, అధ్యక్షుడు ఆదిరెడ్డి పాల్గొన్నారు.

ఆత్మహత్యాయత్నం చేసిన యువకుడి మృతి

తంగళ్లపల్లి, జనవరి 22: తంగళ్లపల్లి మండలం మండెపల్లి గ్రామానికి చెందిన నేనర్ల ప్రశాంత్(24) చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడు. గ్రామానికి చెందిన నేనర్ల శంకర్- అరుణ దంపతుల కుమారుడైన ప్రశాంత్ భవన నిర్మాణం సెంట్రింగ్ పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. గతంలో ప్రమాదం జరగడంతో గాయలై సరిగా పనిచేయలేని పరిస్థితి నెలకొంది. దీంతో మనస్థాపం చెందిన యువకుడు ఈ నెల 20 వ తేదీన గడ్డి మందు తాగి ఆత్మహత్యాయత్నం చేశాడు. ఎల్లారెడ్డిపేటలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృత్యువాత పడ్డాడు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

కరీంనగర్ క్రైం, జనవరి 22 : కరీంనగర్ మానేరు బైపాస్‌రోడ్‌లో ఉజ్వల పార్క్ వద్ద ఎలాంటి అనుమతి లేకుండా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకున్నట్లు ఒకటో టౌన్ పోలీసులు తెలిపారు. ట్రాక్టర్ మానకొండూర్ మండలం వేగురుపల్లికి చెందిన అసరి అనిల్‌యాదవ్‌దిగా వెల్లడైందని తెలిపారు. ట్రాక్టర్‌ను సీజ్ చేయగా, పారిపోయిన డ్రైవర్ తప్పట రవీందర్, యజమానిలపై కేసు నమోదు చేశామన్నారు.

నేడు కేడీసీలో అతిథి అధ్యాపక పోస్టులకు ఇంటర్వ్యూలు

కేయూ క్యాంపస్, జనవరి 22 : హనుమకొండ కాకతీయ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ అప్లికేషన్, మైక్రో బయాలజీ సబ్జెక్టులో ఒక్కో పోస్టుకు అతిథి అధ్యాపకులుగా పనిచేసేందుకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్టు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.రాజిరెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పీజీలో 55 శాతం మార్కులతో పాటు నెట్, స్లెట్, పీహెచ్‌డీ కలిగిన వారికి ఎంపికలో ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. ఆసక్తి, అర్హత ఉన్న అభ్యర్థులు జనవరి 23న మంగళవారం ఉదయం 11 గంటలకు ధ్రువపత్రాలతో పాటు ఒక సెట్ జిరాక్స్ పత్రాలతో ఇంటర్వ్యూలకు హాజరు కావాలని కోరారు.

రూ.6,800 పలికిన పత్తి ధర

జమ్మికుంట, జనవరి 22: జమ్మికుంట వ్యవసాయ మార్కెట్లో క్వింటాల్ పత్తి ధర రూ.6,800 పలికింది. సోమవారం మార్కెట్ యార్డుకు 53మంది రైతులు 430క్వింటాళ్ల విడి పత్తి, ఇద్దరు రైతులు మూడు క్వింటాళ్ల గోనె సంచుల్లో విక్రయానికి తీసుకువచ్చారు. ప్రైవేట్ ట్రేడర్స్ బహిరంగ వేలం ద్వారా గరిష్ఠ ధర రూ.6,800, కనిష్ఠ ధర రూ.5,500 చెల్లించి కొనుగోళ్లు చేపట్టారు. కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) 978క్వింటాళ్ల పత్తిని కొనుగోలు చేసింది.

ఉషు జట్టు రాష్ట్ర కోచ్‌గా రాణావిక్రమ్ గాంధీ


రాణావిక్రమ్ గాంధీ

కరీంనగర్ స్పోర్ట్స్, జనవరి 22: జార్ఖండ్ రాష్ట్రంలో ఈ నెల 24 నుంచి 28వరకు నిర్వహించనున్న జాతీయస్థాయి పాఠశాల క్రీడా సమాఖ్య ఉషు పోటీల రాష్ట్ర జట్టుకు ఉమ్మడి కరీంనగర్ జిల్లా గంభీరావుపేటకు చెందిన భార రాణావిక్రమ్ గాంధీ కోచ్ కమ్ మేనేజర్‌గా ఎంపికయ్యారు. ఈ పోటీల్లో రాష్ట్ర జట్టుకు కోచ్‌గా వ్యవహరిస్తారని ఎస్‌జీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఐలయ్య పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయనను జిల్లా ఎస్‌జీఎఫ్ ప్రధానకార్యదర్శి పోతన శ్రీనివాస్, ఉషు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ ఎడవెల్లి విజయేంద్రరెడ్డి, భార విద్యాసాగర్, జి.శశాంక్‌రెడ్డి అభినందించారు.

గంజాయి పట్టివేత : ఇద్దరు నిందితుల అరెస్టు

కరీంనగర్ క్రైం, జనవరి 22 : కరీంనగర్‌లోని సంతోష్‌నగర్‌లో ఈ నెల 20న సాయంత్రం పోలీసుపెట్రోలింగ్ సందర్భంగా ఇద్దరు అనుమానితులను అదుపులోకి తీసుకుని తనిఖీ చేయగా 1,100 కిలోల నిషేధిత గంజాయి పట్టుబడిందని రెండో టౌన్ పోలీసులు తెలిపారు. కొత్తపల్లి మండలం మల్కాపూర్ గ్రామానికి చెందిన కనమల్ల ప్రభుదయాల్(20), కరీంనగర్ విద్యానగర్‌కు చెందిన తెల్ల మహేష్‌బాబు(23)ల వద్ద గంజాయి పట్టుబడగా కేసు నమోదు చేసి అరెస్టు చేశామని పోలీసులు తెలిపారు. హైదరాబాద్‌లో తక్కువ ధరకు గంజాయిని కొనుగోలుచేసి కొంత వినియోగిస్తూ, కొంత విక్రయిస్తున్నారని తెలిపారు.

వేములవాడకు పోటెత్తిన భక్తులు

● నిరంతరాయంగా స్వామివారి దర్శనం


వేములవాడలో భక్తుల రద్దీ


వేములవాడలో సీతారామచంద్ర స్వామి ఆలయంలో పూజలు


కొండగట్టులో పూజలు నిర్వహిస్తున్న అర్చకులు

వేములవాడ, జనవరి 22: ప్రముఖ పుణ్యక్షేత్రం వేములవాడ సోమవారం భక్తజన ప్రవాహంగా మారింది. మేడారం సమ్మక్క సారలమ్మ జాతరకు వెళ్లడానికి ముందు ఇష్ట దైవమైన రాజరాజేశ్వర స్వామి వారిని దర్శించుకునేందుకు గత కొద్ది వారాలుగా వేలాదిమంది భక్తులు వేములవాడకు తరలివస్తున్నారు. ఈ క్రమంలో సోమవారం వేలాదిమంది భక్తులు వివిధ ప్రాంతాల నుంచి రాజన్న దర్శనం కోసం తరలివచ్చారు. ఈ సందర్భంగా వారు తెల్లవారుజామునే ఆలయ కల్యాణ కట్టలో తలనీలాలు సమర్పించి ధర్మగుండంలో పవిత్ర స్నానాలు ఆచరించారు. అనంతరం సర్వదర్శనం, శీఘ్రదర్శనం క్యూలైన్ల మీదుగా ఆలయంలోకి చేరుకుని తమ ఇష్టదైవమైన రాజరాజేశ్వర స్వామి వారిని దర్శించుకుని తరించారు. స్వామివారికి ప్రీతిపాత్రమైన కోడె మొక్కు చెల్లించుకున్నారు. స్వామి వారి నిత్య కల్యాణం, సత్యనారాయణ వ్రతం తదితర ఆర్జిత సేవలలో పాల్గొన్నారు. భక్తుల రద్దీ అధికంగా ఉన్న కారణంగా ముందుగా ప్రకటించిన విధంగా గర్భాలయంలో రుద్రాభిషేకం, అన్నపూజ తదితర ఆర్జిత సేవలను నిలిపివేసి శీఘ్రదర్శనం అమలు చేశారు. అయినప్పటికీ స్వామి వారి సర్వ దర్శనం కోసం సుమారు మూడు గంటల సమయం, శీఘ్ర దర్శనంకు సుమారు గంటకు పైగా సమయం పట్టింది. కోడెమొక్కు చెల్లింపుకు సుమారు నాలుగు నుంచి ఐదు గంటలకు పైగా సమయం అవసరం అయింది. రాజరాజేశ్వర స్వామి వారి దర్శనం కోసం భారీ సంఖ్యలో భక్తులు తరలిరావడంతో ఆదివారం తెల్లవారుజామున ప్రాతఃకాల పూజ నుంచి సోమవారం రాత్రి నిశి పూజ వరకు ఆలయాన్ని నిరంతరాయంగా తెరిచి ఉంచారు. దీంతో భక్తులు ఆదివారం రాత్రి అంతా స్వామివారిని దర్శించుకునే అవకాశం లభించింది. రాత్రివేళ సైతం భారీ సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకుని కోడె మొక్కు చెల్లించుకున్నారు. ఫలితంగా సోమవారం మధ్యాహ్నం వరకు భక్తుల రద్దీ కొంత మేరకు తగ్గుముఖం పట్టింది. ఆది,సోమవారాలలో కలిపి సుమారు 80 వేలకు పైగా భక్తులు స్వామివారి దర్శించుకున్నారని ఆలయ అధికారులు తెలిపారు. అనుబంధ ఆలయమైన బద్ది పోచమ్మ దేవాలయం కూడా భక్తులతో రద్దీగా మారింది. వేలాది మంది భక్తులు అమ్మవారిని దర్శించుకుని బోనం సమర్పించారు. ఆలయ ఈవో కృష్ణ ప్రసాద్ నేతృత్వంలో ఏఈఓ బి. శ్రీనివాస్, పర్యవేక్షకులు తిరుపతిరావు, అల్లి శంకర్, ప్రోటోకాల్ విభాగం పర్యవేక్షకుడు సిరిగిరి శ్రీరాములు ఏర్పాట్లు పర్యవేక్షించారు.

సీతారాములకు ప్రత్యేక పూజలు

వేములవాడ : అయోధ్యలో శ్రీ బాల రాముడి విగ్రహ ప్రతిష్ఠాపన సందర్భంగా వేములవాడ రాజరాజేశ్వర స్వామి వారి దేవస్థానంలోని సీతారామచంద్ర స్వామివార్లకు ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ స్థానాచార్యులు అప్పాల భీమాశంకర్ నేతృత్వంలో అర్చకులు వేద పండితులు సీతారామచంద్రస్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ఈవో డి కృష్ణప్రసాద్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ పాల్గొన్నారు.

కొండగట్టులో రాములోరికి ప్రత్యేక పూజలు

మల్యాల: కొండగట్టు ఆంజనేయస్వామి సన్నిధిలో సోమవారం శ్రీసీతారామలక్ష్మణులకు ప్రత్యేక పూజలు జరిపారు. అయోధ్యలో బాల రాముని ప్రాణ ప్రతిష్ఠ సందర్భంగా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదికపై ఉత్సవమూర్తులకు అభిషేకం తదితర పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎఫ్‌టీ మారుతీస్వామి, ఏఈవో బుద్ది శ్రీనివాస్ పాల్గొన్నారు.

మహిళతో అసభ్యంగా ప్రవర్తించిన వ్యక్తిపై కేసు

ముత్తారం జనవరి 22: మండలంలోని మైదంబండ గ్రామంలో ఓ మహిళపై అసభ్యంగా ప్రవర్తించిన వ్యక్తిపై ముత్తారం పోలీస్‌స్టేషన్‌లో సోమవారం కేసు నమోదైంది. గ్రామానికి చెందిన ఎర్రం సురేష్ అనే వ్యక్తి ఓ మహిళతో అసభ్యంగా ప్రవర్తించాడు. దీంతో అదే గ్రామానికి చెందిన కొంతమందికి తెలియజేయడంతో ఎర్రం సురేష్‌ను మందలించి అక్కడి నుంచి పంపించారని ఫిర్యాదులో పేర్కొన్నట్లు ఎస్సై మధుసూదన్ రావు తెలిపారు. బాధితుల ఫిర్యాదు మేరకు నిందితునిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

యువకుడి ఆత్మహత్య

చందుర్తి, జనవరి 22: ఉపాధి లేక గల్ఫ్ వెళ్లేందుకు ప్రయత్నించి అనారోగ్య కారణాలతో మెడికల్ రిపోర్టు అన్‌ఫిట్ కావడంతో జీవితంపై విరక్తి చెంది ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన చందుర్తి మండలం జోగాపూర్ గ్రామంలో ఆదివారం జరిగింది. పోలీసుల, గ్రామస్థుల కథనం ప్రకారం గ్రామానికి చెందిన గసికంటి అజయ్ (23) అనే యువకుడు గ్రామంలో సరైన ఉపాధి లేక గత కొద్ది రోజుల నుంచి గల్ఫ్ వెళ్లేందుకు ప్రయత్నిస్తున్నాడు. యువకుడు గతంలో రోడ్డు ప్రమాదానికి గురయ్యాడు. దీంతో మెడికల్ రిపోర్ట్‌లో పలుమార్లు అన్‌ఫిట్ కావడంతో మనస్తాపం చెంది ఇంట్లో అందరూ నిద్రిస్తుండగా ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కుమారునికి ఫోన్లు వస్తున్నప్పటికీ ఫోన్ మాట్లాడడం లేదని తల్లిదండ్రులు చూసేసరికి దూలానికి ఉరివేసుకొని కనిపించాడు. వెంటనే తలుపులు తీసి ఆస్పత్రికి తరలించే వరకే మృతి చెందినట్లు తెలిపారు. ఒక్కగానొక్క కుమారుడు మృతి చెందడంతో తల్లిదండ్రులు బోరున విలపించారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెంకటేశ్వర్లు తెలిపారు.

వేర్వేరు చోట్ల రెండు కార్లు దహనం


సర్వారంలో దహనమైన కారు


బల్వంతాపూర్‌లో దహనమైన కారు

ముత్తారం జనవరి 22: మండలంలోని మైదబండ గ్రామపంచాయతీ పరిధిలోని సర్వారం గ్రామంలో ఆదివారం అర్ధరాత్రి కారు దగ్ధం అయింది. గ్రామస్థుల కథనం ప్రకారం.. ఆదివారం సాయంత్రం మైదబండ గ్రామానికి ఒక కారు వచ్చిందని అక్కడ గొడవ జరగడంతో ఆ కారు తిరుగు ప్రయాణంలో లక్కారం కాశిపల్లె మీదుగా అతివేగంగా వెళ్లి సర్వారం గ్రామాల్లో అదుపుతప్పి డ్రైనేజీలో పడిందని గ్రామస్థులు తెలిపారు. కారు అదుపు తప్పడంతో కారు అక్కడే వదిలేసి అందులో ఉన్న వారు వెళ్లిపోయారని సోమవారం తెల్లవారుజామున కారు దగ్ధమై ఉందని తెలిపారు. కారు దహనం చేసిన వారు ఎవరై ఉంటారని స్థానికులు పోలీసులకు సమాచారం అందించగా పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కారును పరిశీలించారు. ఇప్పటివరకు కారుకు సంబంధించిన వ్యక్తులు ఎలాంటి ఫిర్యాదు చేయలేదని ఎస్‌ఐ మధుసూదన్ రావు తెలిపారు. కారు దహనం కావడంతో గ్రామంలో చర్చనీయాంశంగా మారింది. మైదంబండ గ్రామానికి ఆదివారం కారులో వచ్చి బియ్యాని కిష్టస్వామిపై దాడికి పాల్పడ్డారని తిరుగు ప్రయాణంలో ఇలాంటి సంఘటన జరిగిందని గ్రామస్థులు పేర్కొంటున్నారు.

కారుకు నిప్పటించిన దుండగులు

మల్యాల: మండలంలోని బల్వంతాపూర్‌కు చెందిన కాంగ్రెస్ నాయకుడు నక్క అనిల్ కారును గుర్తు తెలియని వ్యక్తులు నిప్పటించి దహనం చేశారు. వివరాలు ఇలా ఉన్నాయి... రాజారంకు చెందిన తన మిత్రుని కారును తీసుకువచ్చి అనిల్ వాడుకుంటున్నాడు. ఆదివారం తన ఇంటి వద్ద రాత్రి 11 గంటలకు పార్కింగ్ చేసి ఇంట్లోకి వెళ్లాడు. కొద్ది సేపటి తరువాత మంటలతో శబ్దం రావడాన్ని అనిల్ తండ్రి గుర్తించాడు. కుటుంబ సభ్యులు బయటకు వచ్చి మంటలను ఆర్పివేశారు. ఈ ఘటనలో కారు లోపలి భాగం, టైర్లతో పాటు దాదాపుగా పూర్తిగా కారు దహనం అయింది. కారు కింద కర్ర దుంగ పెట్టి పెట్రోల్ పోసి నిప్పటించినట్లు తెలుస్తోందని బాధితుడు అనిల్ తెలిపాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అనిల్‌ను పరామర్శించి కాలిపోయిన కారును పరిశీలించారు. విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఎస్సై అశోక్‌ను ఆదేశించారు.

ధర్మపురిలో వేద పారాయణం


ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్

ధర్మపురి, జనవరి 22: ధర్మపురి లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానంలో సంపూర్ణ కృష్ణ యజుర్వేద క్రమ పారాయణం, సంపూర్ణ రుగ్వేద హవనం, సంపూర్ణ సామవేద పారాయణం కార్యక్రమాలు ఐదవ రోజు సోమవారం ఘనంగా నిర్వహించారు. బ్రహ్మశ్రీ కేదారి ఘనాపాఠి మరో 21 మంది వేదపండితులు యధావిధిగా రుగ్వేద హవనం, సామవేద పారాయణం, శ్రీ కృష్ణ యజుర్వేద క్రమ పారాయణం, ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించారు. శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ మండపంలో కూడా వేదపండితులు పారాయణం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ పూజల్లో పాల్గొని ఆశీర్వచనం పొందారు. ఆలయం పక్షాన వేదపండితులు, అర్చకులు ఆయనను ఘనంగా ఆశీర్వదించారు. ఆలయ ఈవో సంకటాల శ్రీనివాస్, ఆలయ వేదపండి తులు బొజ్జ రమేష్‌శర్మ, ముత్యాలశర్మ, బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు ఇందారపు రామయ్య, ఆలయ మాజీ చైర్మన్ సంగనభట్ల దినేష్, సూపరింటెండెంట్ ద్యావళ్ల కిరణ్‌కుమార్ పాల్గొన్నారు.

నేడు నగునూరు గురుకుల కళాశాలలో జాతీయ సదస్సు

కరీంనగర్‌రూరల్, జనవరి 22: తెలంగాణ సాంఘిక సంక్షేమ మహిళా గురుకుల డిగ్రీ కళాశాల నగునూరులో ఈ నెల 23న జాతీయ సదస్సు నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి సమత ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యామండలి హైదరాబాద్ సౌజన్యంతో రసాయన శాస్త్రం, సూక్ష్మజీవ శాస్త్రం విభాగం ఆధ్వర్యంలో ఎన్విరాన్‌మెంటల్ ప్రొటెక్షన్, మానిటరింగ్ టెక్నిక్స్ అనే అంశంపై ఈ నెల 23, 24 తేదీల్లో రెండు రోజుల పాటు జాతీయ సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు స్పాట్ రిజిస్ట్రేషన్ చేసుకుని సదస్సుల్లో పాల్గొనవచ్చన్నారు.

31నుంచి పీజీ మూడో సెమిస్టర్ పరీక్షలు

గణేశ్‌నగర్,జనవరి 22 : ఎస్.యూ పరిధిలోని పీజీ మూడో సెమిస్టర్ పరీక్షలు 31వ తేదీ నుంచి ప్రారంభం కానున్నాయి. ఎం.బీ.ఏ ఈ నెల 31 నుంచి ఫిబ్రవరి 15వ తేదీ వరకు, ఎం.సి.ఏ. ఫిబ్రవరి 12 వరకు ఎం.ఏ, ఎం.కామ్ ,ఎం.ఎస్సీ, ఎం.ఎస్.డబ్ల్యూ పరీక్షలు ఫిబ్రవరి 9వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు ఎస్.యూ పరీక్షల నియంత్రణాధికారి డాక్టర్ ఎస్ వి శ్రీ రంగప్రసాద్ తెలిపారు. పరీక్షలు మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరుగుతాయి.

లోన్ యాప్ వేధింపులు భరించలేక యువకుడి ఆత్మహత్యాయత్నం

కోల్‌సిటీ, జనవరి 22: లోన్ యాప్ వేధింపులు భరించలేక గోదావరిఖని 7ఎల్‌ఈపీ కాలనీకి చెందిన ఆకుల మహేష్(24) అనే యువకుడు సోమవారం రాత్రి ఇంటి సమీపంలోని రైల్వే ట్రాక్‌పై బొగ్గు రైలుకు ఎదురెళ్లి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. ఈ ఘటనలో రైలు ఇంజన్ మహేష్‌ను పట్టాలపై కొంతదూరం నెట్టుకెళ్లింది. దీంతో అతని ఎడమ చేయికి తీవ్ర గాయాలయ్యాయి. అతన్ని గోదావరిఖని ప్రభుత్వాసుపత్రిలో చేర్పించి చికిత్స చేయిస్తున్నాడు. మహేష్ సోదరుడు రాకేష్ కథనం ప్రకారం ఎంబీఏ పూర్తి చేసిన మహేష్ సింగరేణిలో ఔట్ సోర్సింగ్‌లో పనిచేస్తున్నాడు. ఇటీవలే ఓ యాప్‌లో రుణం తీసుకున్నాడు. చాలా వరకు డబ్బులు కట్టాడు. అయినా ఇంకా వడ్డీలు, లేట్ ఫీజులతో రూ.29,860బకాయి చెల్లించాలని, లేకపోతే వాట్సాప్‌లో నీ ఫొటో, నీ కుటుంబ సభ్యుల ఫొటోలు పెట్టి నీ బంధుమిత్రులందరికీ అసభ్యంగా మెసేజ్‌లు పంపుతామంటూ బెదిరించారు. దీంతో తీవ్ర మనస్థాపానికి గురైన మహేష్ తన స్నేహితుడికి ఫోన్ చేసి వాపోయాడు. అనంతరం రైలు కింద పడి ఆత్మహత్యాయత్నం చేశాడు. గోదావరిఖని వన్‌టౌన్ పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు.

గుర్తుతెలియని మహిళ మృతి


మహిళ మృతదేహం

కరీంనగర్ క్రైం, జనవరి 22: కరీంనగర్ ఆర్టీసీ బస్టాండ్‌లో స్పృహ కోల్పోయిన గుర్తుతెలియని మహిళ మరణించిందని ఒకటో టౌన్ పోలీసులు తెలిపారు. పోలీసుల వివరాల ప్రకారం.. సోమవారం మధ్యాహ్నం 1 గంట సమయంలో గుర్తుతెలియని మహిళ(30-35) బస్టాండ్‌లో స్పృహకోల్పోగా ఆర్టీసీ సిబ్బంది వెంటనే ఆమెను కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే ఆమె మరణించిందని వైద్యులు వెల్లడించారు. మహిళ మృతదేహాన్ని మార్చురీలో భద్రపరిచారు. మహిళను గుర్తించిన వారు పోలీసులు ఫోన్ నెంబరు 8712670761, 9908440822కు సమాచారం అందించాలని కోరారు.

అంతర్‌జిల్లా నేరస్థుడిపై పీడీ యాక్ట్ అమలు

సిరిసిల్ల క్రైం, జనవరి 22: పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలంలోని మల్లాపూర్‌కు చెందిన అంతర్‌జిల్లా నేరస్థుడైన కటుకోజ్వల రమేశ్‌చారి(37)కు పీడీయాక్ట్ అమలు చేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లా పరిధిలో అమాయక ప్రజలను నమ్మించి మోసాలకు పాల్పడుతున్నాడని రమేశ్‌చారిపై జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి పీ.డీ.యాక్ట్ అమలుకు ఉత్తర్వులు ఇవ్వగా రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు నిందితుడికి ఎల్లారెడ్డిపేట సీఐ శశిధర్‌రెడ్డి ఉత్తర్వులు అందజేసి సోమవారం చర్లపల్లి జైలుకు తరలించారు. గతంలో రమేశ్‌చారి ఉత్తర తెలంగాణ జిల్లాల్లో నిరుద్యోగులను మోసం చేసి ఉద్యోగాలు పెట్టిస్తానని చెప్పి నమ్మించి పెద్దఎత్తున డబ్బులు వసూలు చేయడంతో అతనిపై ఎనిమిది కేసులు నమోదయ్యాయి. దీంతో కరీంనగర్ కమిషనరేట్‌లో పీడీయాక్ట్‌తో జైలుకు వెళ్లివచ్చాడు. సిరిసిల్ల, వీర్నపల్లి, వేములవాడ, తదితర ప్రాంతాలు తిరుగుతూ తక్కువ ధరకు బంగారం, ఎలక్ట్రానిక్ వస్తువులు సరఫరా చేస్తానని అమాయక ప్రజలను నమ్మించి కోట్ల రూపాయలు వసూలు చేసి మోసాలకు పాల్పడడంతో అతనిపై 12కేసులు నమోదుచేసి పీడీ యాక్ట్‌తో అరెస్ట్ చేశారు.

మార్మోగిన రామనామం

- కిటకిటలాడిన ఆలయాలు
- వాడవాడలా రాములోరి కల్యాణాలు..
- అన్నదాన కార్యక్రమాలు
- దీప కాంతులతో విరజిల్లిన పల్లెలు, పట్టణాలు

కోరుట్ల, జనవరి 22 : అయోధ్య రామమందిరంలో బాల రాముడి ప్రాణ ప్రతిష్ఠాపన మహోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం పట్టణం అంతా రామనామస్మరనతో మారుమోగింది. పట్టణంలోని వివిధ దేవాలయాలతో పాటు వార్డులలో హిందు దార్మిక సంఘాలు జైశ్రీరాం నినాదాలతో ర్యాలీలను నిర్వహించారు. పట్టణంలోని రామాలయంలో సీతారామ ఉత్సవ విగ్రహాలతో శోభాయాత్ర జరిపారు. ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురభి నవీన్ రావు పాల్గొని పూజలు చేశారు. పట్టణంలోని శ్రీరామ విజయోత్సవ శోభయాత్ర కమిటీ ఆధ్వర్యంలో వాసవి కళ్యాణ భవనంలో సీతారాముల ఉత్సవ విగ్రహాలకు వేదపండితులు పాలెపు రాంశర్మ, వినయ్, కపిల్ స్వామివారి కల్యాణం జరిపారు. సాయంత్ర సమయంలో ఉత్సవ మూర్తులతో శోభాయాత్ర నిర్వహించగా ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ జెండా ఊపి ప్రారంభించారు. సీఐ ప్రవీణ్ కుమార్, ఎస్ఐ ప్రవీణ్ కుమార్ భారీ బందోబస్తు నిర్వహించారు.



కోరుట్లలో శోభాయాత్రలో పాల్గొన్న భక్తులు



బోర్నపల్లి ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు



జగ్గసాగర్‌లో సీతారాముల వేషధారణతో చిన్నారులు

కోరుట్ల రూరల్ : మండలంలోని అన్ని గ్రామాలు జై శ్రీరాం నినాదంతో మారుమోగాయి. గ్రామాలలోని దేవాలయాలలో ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఆలయాల్లో హోమం నిర్వహించి సీతారాముల కల్యాణం జరిపారు. గ్రామ ప్రజాప్రతినిదులు, హిందు దార్మక సంఘ సభ్యులు పాల్గొన్నారు.

మల్యాల: అయోధ్యలో బాల రాముని ప్రాణ ప్రతిష్ట సందర్భంగా గ్రామాలు అంతా రామమయంగా మారాయి. రామనామ స్మరణతో ఘోషించాయి. ఉత్సవమూర్తులను ఊరేగింపుగా తీసుకువచ్చి ప్రత్యేక పూజలు జరిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని రాముని ప్రాణప్రతిష్ట కార్యక్రమంలో పునీతులయ్యారు. అయోధ్యలోని ప్రాణప్రతిష్ట కార్యక్రమంను గ్రామాల్లో లైవ్ ద్వారా వీక్షించే ఏర్పాట్లు చేశారు. మల్యాల మండల కేంద్రంలో సాయంత్రం స్వామి ఉత్సవమూర్తులతో భారీ ఊరేగింపు నిర్వహించారు

●అయోధ్య నుంచి తీసుకువచ్చిన రాముని పాదుకలను మండలంలోని మద్దుట్లలో ప్రతిష్ఠించారు. చిలుకూరి బాలాజీ ఆలయ ప్రధానర్చకులు ఆత్మారాం మహారాజ్ ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన సుంచుల రామచంద్రం -విజయ ఆశ్రమంకు విరాళంగా అందించిన స్థలంలో ప్రతిష్ఠించారు. సర్పంచ్ కెల్లెటి మల్లమ్మ, మహేష్, రమేష్, భూమయ్య పాల్గొన్నారు.

పెగడపల్లి : మండలంలో అంతా రామనామమే అగుపించింది. బాల రాముడి విగ్రహ ప్రతిష్ఠ సందర్భంగా మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాలలోని ప్రతి ఇంట పండుగ వాతావరణం నెలకొంది. ఊరూరా సీతారామ చంద్రస్వాముల ఉత్సవ విగ్రహాలను ట్రాక్టర్లపై ఉంచి ర్యాలీలు తీశారు. ప్రతి ఒక్కరు జై శ్రీరాం అంటూ ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకుని తమ ఆరాధ్య దేవుని ప్రతిష్ఠ కల సాకారం పట్ల సంబరాలు జరుపుకున్నారు.

రాయికల్: రాయికల్ పట్టణంతో పాటు మండలంలోని పలు గ్రామాల్లోని ఆలయాల్లో అయోధ్య శ్రీరాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ ఉత్సవాలు సోమవారం ఘనంగా జరిగాయి. రాయికల్ పట్టణంలోని ప్రాచీన బద్దాల పురం పురాతన భక్తాంజనేయ స్వామి ఆలయంలో బ్రాహ్మణులచే ప్రత్యేక పూజలు నిర్వహించారు. దావన్‌పెల్లి గ్రామంలోని ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేశారు. జడ్పీటీసీ అశ్విని జాదవ్, యూనియన్ బ్యాంక్ మేనేజర్ తిరుపాల్ నాయక్, సర్పంచ్ యమునరవి పాల్గొన్నారు. బోర్నపెల్లి గ్రామంలో సీతారామచంద్ర స్వామి ఆలయంలో పూజలు, అభిషేకాలు చేశారు. చెన్నమనేని వరదరాజేశ్వర్‌రావు రాసిన శ్రీరామకోటి రచన పుస్తకాల పూజా కార్యక్రమాలో ఆధ్యాత్మికత నెలకొంది.

●పట్టణంలో భక్తులు శ్రీరామ సంకీర్తనలు చేస్తూ బైక్ ర్యాలీ నిర్వహించారు. అలాగే ఇటిక్యాల గ్రామంలో హనుమాన్ దేవస్థానం కమిటీ ఆధ్వర్యంలో అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు కాట్లే రాజరెడ్డి, సర్పంచ్ సామల లావణ్యవేణు, పీఏసీఎస్ ఛైర్మన్ మహిపతిరెడ్డి, బీజేపీ మహిళా మంల అధ్యక్షుడు సత్తయ్య గౌడ్ పాల్గొన్నారు. అల్లీపూర్ గ్రామంలో సనాతన హిందూ ధర్మ ఐక్య వేదిక ఆధ్వర్యంలో పురోహితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఇబ్రహీంపట్నం: అయోధ్యలో శ్రీరామ ప్రాణప్రతిష్ఠలో భాగంగా గ్రామాలలో రామ భక్తులు, మహిళలు ఉత్సవమూర్తులతో ఉరేగింపులు నిర్వహించారు. బర్ధీపూర్ గ్రామంలో బోలెనాథ్ ట్రస్ట్ వ్యవస్థాపకులు సొంతి మోహన్ యోగి ప్రత్యేక పూజలు చేశారు. గ్రామ శివారులో కమాన్ నిర్మాణానికి, నంది విగ్రహ ఏర్పాటుకు మోహన్ యోగి భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు. సర్పంచ్ సంగం సాగర్ పాల్గొన్నారు.

కథలాపూర్ : మండలంలోని పలు గ్రామాల్లోని రామాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సిరికొండ శ్రీరాజరాజేశ్వరస్వామి, పంచముఖ ఆంజనేయస్వామి ఆలయాల్లో మహాయజ్ఞం చేశారు. దూలూరు సీతారామాలయంలో లోక కళ్యాణార్థం హోమం, పుష్పార్చన చేశారు. కోరుట్ల ఇస్కాన్ టెంపుల్ అర్చకులు నరహరిదాస్ వినిపించిన ప్రవచనములు ఆకట్టుకున్నాయి. రాముని విగ్రహంతో శోభాయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో సర్పంచులు గాండ్ల స్వామి, పోతు సింధూజరాజశేఖర్, సులోచన, దయ్య లక్ష్మీనరసయ్య, మాజీ సర్పంచ్ శ్రీరాములు పాల్గొన్నారు.

బీర్‌పూర్: మండలకేంద్రంలోని హనుమాన్ ఆలయం, తుంగూర్ గ్రామంలోని శివాలయం సమీపంలో అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాముని ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని ఎల్ఈడీల ద్వారా ప్రత్యేక ప్రసారాన్ని వీక్షించారు. ఎంపీపీ మసర్తి రమేష్, సర్పంచ్‌లు శిల్ప రమేష్, గుడిసె శ్రీమతి జితేందర్ పాల్గొన్నారు.

మెట్‌పల్లి రూరల్: అయోధ్యలో బాల రాముడి ప్రణ ప్రతిష్ఠ సందర్భంగా సోమవారం మండలంలోని పల్లెల్లోని ఆలయాల్లో రామనామస్మరణతో మారు మోగాయి. వేంపేట గ్రామంలో శ్రీ రామకృష్ణ సంకీర్తన మండలి ఆధ్వర్యంలో భక్తులు, జగ్గసాగర్ గ్రామాల్లో ఉత్సవ మూర్తులతో పురవీధుల్లో శోభయాత్ర నిర్వహించారు. ఆయా గ్రామాల్లోని ప్రజాప్రతినిధులు, నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

మల్లాపూర్ : మండలంలోని పలు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అర్చనలు ఘనంగా జరిగాయి. అనంతరం ఆయా దేవాలయాల్లో భక్తులకు నిర్వాహకులు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ప్రజాప్రతినిధులు, నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

మెట్‌పల్లి: అయోధ్యలో శ్రీరాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ మహోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం పట్టణంలోని ఆలయాల్లో భక్తుల సందడి నెలకొంది. స్వామి వారికి పురోహితులు ప్రత్యేక పూజలు, హోమం చేశారు. శ్రీరాముడి విగ్రహ ప్రతిష్ఠ ప్రత్యక్ష ప్రసారాన్ని ఆలయాల్లో ఏర్పాటు చేశారు.

వెల్గటూర్: అయోధ్యలో బాల రాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమం సందర్భంగా మండలంలోని వివిధ దేవాలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు స్వామి వారికి అర్చన అభిషేకం, షోడచోపచార పూజలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. వెల్గటూర్, కిషన్‌రావుపేట గ్రామాలలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

కొడిమ్యాల: మండలంలోని వివిధ ఆలయాల్లో సోమవారం ప్రత్యేక పూజలు చేశారు. మండల కేంద్రంలోని శ్రీసీతారామచంద్ర స్వామి వారి ఆలయంలో హోమం, అభిషేకం మహా అన్నదానం నిర్వ హించారు. సాయంత్రం ఉత్సవమూర్తులతో శోభాయాత్ర చేపట్టారు. మండలంలోని పూడూర్ బ్రహ్మంగారి ఆలయంలో శాంతి కల్యాణం భక్తులు నిర్వహించారు. అయోధ్య నుంచి తెచ్చిన రామ పాదుకలను గ్రామంలో ఊరేగింపు చేశారు. సర్పంచు మమతనర్సింహరెడ్డి రామభక్తులు పాల్గొన్నారు.

గొల్లపల్లి: అయోధ్యలో శ్రీరామ విగ్రహ ప్రాణ ప్రతిష్ఠను పురస్కరించుకుని కర సేవకులను ధర్మపురి బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ కస్తూరి సత్యం సోమవారం పూలమాలలతో ఘనంగా సన్మానించారు. గొల్లపల్లి సర్పంచ్ ముస్కు నిశాంత్ రెడ్డి, ఆలయ ధర్మకర్త మండలి చైర్మన్ భూమయ్య, మండల బీజేపీ అధ్యక్షుడు కట్ట మహేష్ వీహెచ్‌పీ మండల అధ్యక్షుడు కుంభార్కార్ అరుణ్ కుమార్, వీహెచ్‌పీ పట్టణ ప్రధాన కార్యదర్శి ఆవుల వెంకటేష్ యాదవ్ పాల్గొన్నారు.



వెల్గటూర్‌లో బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న యువకులు



మల్యాలలో భక్తుల ఊరేగింపు



పెగడపల్లిలో ర్యాలీ నిర్వహిస్తున్న భక్తులు

దేశంలో అన్ని మతాలు సమానమే



జీవన్‌రెడ్డి సన్మానిస్తున్న పాస్టర్లు

జగిత్యాలరూరల్, జనవరి 22 : దేశంలో అన్ని మతాలు సమానమేనని మన మతాన్ని ఎంతగా ప్రేమిస్తామో ఇతరుల మతాలను కూడా అంతే ప్రేమించాలని పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పేర్కొన్నారు. జగిత్యాల రూరల్ మండలంలోని లక్ష్మీపూర్‌లో సీఎస్ఐ వెస్లీ సంఘం 13వ వార్షికోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్సీ మాట్లాడుతూ నక్క ఇంద్రయ్య ద్వారా ఊరిలో క్రైస్తవులు సంబరాలు జరుపుకునేందుకు కారణమయ్యారని పేర్కొన్నారు. దేశంలో అన్ని మతాలు మంచి చేయమనే చెబుతాయన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంఘకాపరి జి. అబ్రహం, కోశాధికారి ఇమ్మాన్యుయేల్, బీ ఎస్పీ ధర్మపురి నియోజకవర్గ ఇన్‌చార్జి నక్క విజయ్, నాయకులు బాపురెడ్డి, స్వామిరెడ్డి, రాజిరెడ్డి, లక్ష్మం శ్యాం, తదితరులు పాల్గొన్నారు.

మహాదేవ స్వామి ఆలయ ముఖ ద్వారం ప్రారంభం



ముఖ ద్వారాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్

కోరుట్ల, జనవరి 22 : పట్టణంలోని గంగపేటలో ఉన్న మహాదేవ స్వామి దేవాలయ కోసం నిర్మాణం చేసిన ముఖద్వారాన్ని సోమవారం కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ నాయకులతో కలిసి ప్రారంభించారు. వేదపండితులు ప్రత్యేక పూజలను జరిపగా వార్డు కౌన్సిలర్ యాటం పద్మ, పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షుడు అన్నం అనిల్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దారిశెట్టి రాజేష్‌లతో కలిసి ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ ప్రారంభించారు. కార్యక్రమంలో దేవాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు గెల్లె గంగాధర్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

అధికారులు అక్రమాలకు పాల్పడుతన్నారని ఫిర్యాదు

ఇబ్రహీంపట్నం, జనవరి 22: అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్నారంటు జిల్లా సివిల్ సప్లై అధికారి వెంకటేశ్వర్‌రావు, డిప్యూటీ తహశీల్దార్ ఉమా పతిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ తిమ్మాపూర్ మాజీ ఉప సర్పంచ్ చల్లా సునీల్ కలెక్టర్ కార్యాలయంలో అధికారికి ఫిర్యాదు చేశారు. మండలంలోని తిమ్మాపూర్‌లో నిర్మించిన శ్రీ వెంకట లక్ష్మీనరసింహా ఇండ స్ట్రీస్ రైస్ మిల్‌లో పనులు పూర్తి కాకుండానే అధికారులు అడ్డదారిలో 2200 టన్నుల ధాన్యం కేటాయించి అక్రమాలకు పాల్పడ్డరని ఆరోపించారు. మిషనరీలు పెట్టకుండానే 4 కోట్ల 80 లక్షల ధాన్యం ఎలా కేటాయించారో తెలుపాలని సివిల్ సప్లై అధికారులకు మొరపెట్టుకున్నా పట్టించుకోవడం లేదని ఆరోపించారు. కలెక్టర్ స్పందించి రైస్‌మిల్‌పై సమగ్ర విచారణ జరిపి, అధికారుల పై చర్యలు తీసుకోవాలని కోరారు.

రైతు బజార్‌లో గది కేటాయించాలి

జగిత్యాల టౌన్, జనవరి 22: జిల్లా కేంద్రంలోని రైతు బజార్‌లో హమాలీలు ఉండేందుకు గదిని కేటాయించాలని సోమవారం ఎమ్మెల్యే సంజయ్ కుమార్‌ను హమాలీ సంఘం నాయకులు కలిసి వినతి పత్రం అందజేశారు. అనంతరం వారి సమస్యలను ఎమ్మెల్యేకు వివరించారు. అధికారుల దృష్టికి తీసుకవెళ్లి గదిని కేటాయించేలా చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. పట్టణంలోని 32వ వార్డుకు చెందిన మాజీ కౌన్సిలర్ సత్యమ్మ అనారోగ్యంతో మృతి చెందగా బాధిత కుటుంబాన్ని ఎమ్మెల్యే పరామర్శించారు. నాయకులు గంగమల్లు, మల్లేశం ఉన్నారు. అనంతరం మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, జడ్పీ అధ్యక్షురాలు దావ వసంతతో కలిసి ఎమ్మెల్యే సంజయ్ కుమార్ రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న ధర్మపురి మండలం నెరేల్ల బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బాబు కుమార్‌ను పరామర్శించారు.

నిలిచిపోయిన పనులు పూర్తి చేస్తాం

- బీఆర్ఎస్ హయాంలో మహిళలకు పెద్ద పీట
- కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్

మెట్‌పల్లి రూరల్, జనవరి, 22: అసెంబ్లీ ఎన్నికలతో నిలిచిపోయిన పనులను త్వరలోనే పూర్తి చేపిస్తానని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు. సోమవారం మండలంలోని చౌలమద్దిలో నిర్మించిన మహిళ సంఘ భవనాన్ని స్థానిక నాయకులు, మహిళలతో కలిసి ప్రారంభించారు. ఎమ్మెల్యేగా గెలిచిన తరువాత మొదటి సారి గ్రామానికి వచ్చిన డాక్టర్ సంజయ్‌ను మహిళలు మంగళహారతులతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆయనను ప్రజాప్రతినిధులు, మహిళ సంఘాల నాయకులు శాలువలతో సన్మానించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళలకు అత్యంత ప్రాధాన్యత కల్పించింది మాజీ సీఎం కేసీఆర్ అని పేర్కొన్నారు. మహిళలు తమ స్వశక్తితో జీవించడానికి పించన్లు, ఉపాధి, రుణాలు అందజేసి ప్రోత్సాహం కల్పించామన్నారు. గ్రామంలోని నిలిచిపోయిన బ్రిడ్జి పనులను త్వరలో పూర్తి చేయడానికి ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యలను పరిష్కారిస్తాన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మారు సాయిరెడ్డి, ఎల్ఎస్‌సీఎస్ ఛైర్మన్ తీగల లింగారెడ్డి, సర్పంచు గడ్డం లింగారెడ్డి, ఉప సర్పంచ్ వెంకటేష్, ఎంపీడీవో భీమేష్‌రెడ్డి, కార్యదర్శి రవి, పాలక వర్గం సభ్యులు, మహిళ సంఘాల నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

పరిహారాలను అందరికి అందజేస్తా

మెట్‌పల్లి: అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా నిలిచిన సీఎం సహాయ నిధి చెక్కులను మంజూరైన వారందరికి అందజేస్తానని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు. సోమవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంజూరైన సీఎం సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఆర్థిక ఇబ్బందులతో చికిత్స చేయించుకోలేని వారికి గత బీఆర్ఎస్ ప్రభుత్వం మంజూరు చేసిన చెక్కులను ఎన్నికల ఆంక్షలతో నిలిపి వేయడం జరిగిందన్నారు. వాటిని తిరిగి మంజూరు చేయిస్తానన్నారు. నియోజక వర్గంలోని ప్రజలకు అందుబాటులోనే ఉంటా ఎలాంటి సమస్యలు ఉంటే నేరుగా సంప్రదించాలని, వైద్య సహాయం కోసం తప్పకుండా తనవంతుగా చేస్తానన్నారు. కార్యక్రమంలో సర్పంచులు నున్నం సత్యం, దశరథ్‌రెడ్డి, కోరెపు రవి, నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

గ్రామాల్లో బీఆర్ఎస్‌కు పూర్వవైభవం ఖాయం

కోరుట్ల రూరల్: గ్రామాలలో బీఆర్ఎస్‌కు తిరిగి పూర్వవైభవం లభిస్తుందని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ అన్నారు. సోమవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మండలంలోని మాదాపూర్ గ్రామ బీఆర్ఎస్ కార్యవర్గాన్ని సన్మానించి మాట్లాడారు. గ్రామ అధ్యక్షుడిగా బయ్యని మారుతి, ఉపాధ్యక్షుడిగా ఉమ్మిడి నర్సారెడ్డిలను నియమిస్తూ మండల అధ్యక్షుడు, మాదాపూర్ సర్పంచ్ దారిశెట్టి రాజేష్ ప్రకటించగా వారికి నియామక పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు అన్నం అనిల్, మాదాపూర్ సింగిల్ విండో ఛైర్మెన్ ఆదిరెడ్డి, నాయకులు గడ్డం మధులతో పాటు పలువురు పాల్గొన్నారు.



చౌలమద్దిలో శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్

పల్లెలతోనే సమగ్ర అభివృద్ధి

ఇబ్రహీంపట్నం: పల్లెలతోనే రాష్ట్రం, దేశం సమగ్రంగా అభివృద్ధి చెందుతాయని కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ కుమార్ అన్నారు. సోమవారం మండలంలోని వర్షకొండలో నిర్మించిన గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని సర్పంచ్ దొంతుల శ్యామల-తుక్కరాంతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం నాయకపోడు యూత్ ఆధ్వర్యంలో ఎర్పాటు చేసిన కోమురం భీం విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జాజాల భీమేశ్వరి-జగన్‌రావు, వైస్ ఎంపీపీ నోముల లక్ష్మరెడ్డి, ఉప సర్పంచ్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయం

వెల్గటూర్, జనవరి 22: విద్యార్థుల శ్రేయస్సు కోసం పెద్దపల్లి లయన్స్ క్లబ్ చేపడుతున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని మండల విద్యాధికారి బత్తుల భూమయ్య పేర్కొన్నారు. సోమవారం వెల్గటూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు లయన్స్ క్లబ్ ఆఫ్ పెద్దపల్లి ఆధ్వర్యంలో డిస్ట్రిక్ అడిషనల్ సెక్రెటరి గుంటుక చంద్రప్రకాష్ ఆర్థిక సహకారంతో రూ.12 వేల విలువ గల మైక్ సెట్‌ను పెద్దపల్లి లయన్స్ క్లబ్ అధ్యక్షుడు సాదుల వెంకటేశ్వర్లు చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు కుమారస్వామి, ప్రధానోపాధ్యాయుడు నందయ్య, ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

చిన్నారులకు అక్షరాభ్యాసం

మల్యాల, జనవరి 22: మండలంలోని రామన్నపేటలో సోమవారం నిర్వహిం చిన వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో బాగంగా గ్రామంలో గల అంగన్‌వాడీ కేంద్రాలలో సోమవారం చిన్నారులకు అన్నప్రాసన, అక్షరాభ్యసం చేశారు. పౌష్టికా హారంపై అవగాహన కల్పిస్తూ చిన్నారుల ఎదుగుదలకు, గర్భిణులు, బాలింతలు పోషకాహారం తప్పక తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ రాజశ్రీ, సర్పంచ్ జలజ, అంగన్‌వాడీ టీచరు రేణుక గ్రామస్తులు పాల్గొన్నారు

ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పూజలు

జగిత్యాలరూరల్, జనవరి 22 : ఐదు దశాబ్దాల భారతీయుల సుందరస్వప్నం అయోధ్య శ్రీరామ మందిర భవ్యక్షేత్రం ప్రారంభోత్సవం సందర్భంగా ఎమ్మెల్సీ టి. జీవన్‌రెడ్డి జగిత్యాల రూరల్ మండలంలోని అంతర్గాం హన్‌మాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీరాముల వారి ఆశీస్సులు జిల్లా ప్రజలపై ఉండాలని ప్రార్థించారు. ఎమ్మెల్సీ వెంట కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

రామాలయం నిర్మాణానికి భూమి పూజ

గొల్లపల్లి, జనవరి 22: గొల్లపల్లి మండలంలోని శ్రీరాములపల్లె గ్రామంలో నూతనంగా చేపట్టనున్న రామాలయం నిర్మాణానికి సోమవారం అర్చకులు భూమిపూజ చేశారు. గ్రామానికి చెందిన ఒ రుగల రాజవ్వ-రాజయ్య, కుమార్-గౌతమి దంపతులు ఆరు గుంటల భూమిని విరాళంగా అందజే శారు. ఈ సందర్భంగా నూతనంగా చేపట్టిన ఆలయ నిర్మాణానికి పూజారుల మంత్రోచ్చరణల మ ధ్య దాతలు భూమిపూజ చేశారు. అయోధ్యలోని రామ మందిరంలో శ్రీ బాల రాముడి విగ్రహానికి ప్రాణ ప్రతిష్ఠ చేస్తున్న సందర్భాన్ని పురస్కరించుకుని గ్రామానికి చెందిన భూదాతలు సుమారు రూ.15 లక్షల విలువైన భూమిని రామాలయ నిర్మాణానికి విరాళంగా అందజేసి రామ భక్తిని చాటుకున్నారు. ఈ సందర్భంగా భూమి విరాళం గా అందించిన దాతలను గ్రామస్థులు అభినందిం చారు. కాగా మండలంలోని అన్ని గ్రామాల్లో అయోధ్య బాలరాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ సందర్భంగా ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. రామనామ స్మరణలతో గ్రామాలు మార్మోగిపోయాయి.



ఆలయ నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న గ్రామస్థులు

రాహుల్‌గాంధీ యాత్రను అడ్డుకోవడం సరికాదు

మెట్‌పల్లి, జనవరి, 22 : కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ శాంతియుతంగా నిర్వహిస్తున్న భారత్ జోడో యాత్రను అడ్డుకోవడం సరికాదని కాంగ్రెస్ నాయకులు అన్నారు. సోమవారం పట్టణంలోని పాత బస్టాండ్ చౌరస్తాలో కొవ్వొత్తులతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలోని ప్రజలకు భరోసా కల్పించడానికి రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రను చేపట్టారన్నారు. యాత్రను శాంతియుతంగా నిర్వహిస్తున్న సమయంలో ఆయనను అడ్డుకోవడాన్ని ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. బీజేపీ ప్రభుత్వం గొడవలు సృష్టించేందుకు ప్రయత్నిస్తోందన్నారు. రాహుల్ గాంధీని అడ్డుకోవడం దుచ్చర్య అని, దాడిని పూర్తిగా ఖండిస్తున్నామన్నారు. శ్రీరామ చంద్రుని పట్ల భక్తి, విశ్వాసాలు ఉంటే ఆ పాలనను తలపించేలా మోదీ వ్యవహరించాలన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణాధ్యక్షుడు జెట్టి లింగం, కౌన్సులర్లు యామ రాజయ్య, మర్రి సహాదేవ్, నాయకులు మహేందర్‌రెడ్డి, అంజిరెడ్డి, రాం ప్రసాద్, లక్ష్మణ్, గంగాధర్, ఎండీ షాకీర్, రాజేశ్వర్‌గౌడ్, రమేష్, షేక్ మొహమ్మద్, రాజేష్ పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

మల్యాల: మల్యాల సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా దామోదర్‌రెడ్డి సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పని చేసిన కోటేశ్వర్ స్థానంలో పది రోజుల క్రితం పలువురు సీఐల బదిలీ సందర్భంగా నాగేశ్వర్‌రావు మల్యాల సీఐగా నియమితులు కాగ బాధ్యతలు చేపట్టక ముందే మళ్లీ బదిలీలు జరగడంతో దామోదర్‌రెడ్డి మల్యాల సీఐగా నియమితులు అయ్యారు. నూతన సీఐని మల్యాల ఎస్సైలు అశోక్, కుమారస్వామితో పాటు కొడిమ్యాల, పెగడపల్లి ఎస్సైలు పోలీసు సిబ్బంది కలిసి పుష్పగుచ్చాలు అందించారు.

మెట్‌పల్లి రూరల్: మహిళలతోనే ప్రతి ఇంట్లో సుఖ సంతోషాలతో ఉంటుందని సర్పంచు కోరెపు శ్యామల-మురళి అన్నారు. జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా సోమవారం మండలంలోని కోనరావుపేట గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలోని బేటి బచావో బేటీ పడావో అనే కార్యక్రమాన్ని నిర్వహించి విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. పంచాయతీ వార్డు సభ్యుడు జక్కని పరందాములు, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ హైమది, పాల్గొన్నారు.

కోరుట్ల రూరల్ : కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన వికసిత్ భారత్ సంకల్పయాత్రలో బాగంగా సోమవారం మండలంలోని కల్లూర్ గ్రామంలో బెటి బచావో బెటి పడావో పథకంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. స్పెషల్ అధికారి శంకర్, ప్రభుత్వ గ్రామ సర్పంచ్ వనతడుపు ఆంజయ్య, పాఠశాల ప్రదానోపాధ్యాయుడు ప్రవీణ్, ఐసిడిసి అధికారులతో పాటు పలువురు పాల్గొన్నారు.

కొడిమ్యాల: మండలంలోని నల్లగొండ శ్రీలక్ష్మీనర్సింహస్వామి దేవాలయంలో పట్టెనామాలు, కోరమీసాలు అమ్ముకొను హక్కు, కొబ్బరి ముక్కలు పోగు చేసుకొనుటకు హక్కు పొందుటకు ఈ నెల 27న ఉదయం 11 గంటలకు బహిరంగ వేలం నిర్వహిస్తున్న ఆలయ చైర్మన్ సత్యనారాయణరావు, ఈవో మారుతి తెలిపారు. ఫిబ్రవరి 19, 2024 నుంచి ఫిబ్రవరి 25 వరకు కాలపరిమితి ఉంటుందన్నారు. ఆసక్తిగల వారు పట్టె నామాలు, కోరమీసాలు అమ్ముకొనుటకు హక్కు పొందుటకు గాను 2లక్షల రూపాయల డిపాజిట్, కొబ్బరి ముక్కలు పోగు చేసుకొను హక్కు పొందుటకు 40 వేల రూపాయల డిపాజిట్ చెల్లించి వేలంపాటలో పాల్గొనాలన్నారు.

ధర్మపురి: రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి కాలు కోల్పోయిన ధర్మపురి మండలంలోని నేరెళ్ల గ్రామానికి చెందిన అక్కెనపెల్లి బాబుకుమార్‌ను మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్, జడ్పీ చైర్‌పర్సన్ దావా వసంత సోమవారం పరామర్శించారు.

పెగడపల్లి : మండలంలోని నామాపూర్ గ్రామానికి చెందిన సిలువేరు తిరుపతి (43) అనే వ్యక్తి సోమవారం ప్రమాదవశాత్తు ట్రాక్టర్ కిందపడి మృతి చెందాడు.

పాఠశాలను సందర్శించిన ప్రభుత్వ విప్

ధర్మపురి, జనవరి 22: ధర్మపురి మండలంలోని దొనూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలను ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాలలో విద్యార్థుల సంఖ్య, విద్యాబోధన, వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు చక్కని విద్యాబో ధన చేసి ఉత్తమ ఫలితాలు సాధించేలా ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన సూ చించారు. అంతకు ముందు ఆయనకు పాఠశాల పక్షాన హెచ్ఎం ఎస్. సీతాలక్ష్మి, టీచర్లు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. పాఠశాలలో నెలకొన్న సమస్య లు గురించి ఆయనకు వినతి పత్రాన్ని అందించారు. దీంతో ఆయన సానుకూలంగా స్పందించి సమస్యలు పరిష్కరిస్తానని తెలిపారు. ఆయన వెంట టీపీసీసీ సభ్యులు సంగనభట్ల దినేష్ పాల్గొన్నారు.

పెగడపల్లి: పెగడపల్లి మండలంలోని కీచులాటపల్లి, మ్యాకవెంకయ్యపల్లి గ్రామాలలో సోమవారం ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అయోధ్యలో బాలరా ముడి విగ్రహ ప్రతిష్ఠను పురస్కరించుకుని గ్రామ గ్రామాన జరిగిన ప్రత్యేక పూజా కార్యక్రమాలలో బాగంగా హనుమాన్ ఆలయాలలో జరిగిన ఉత్సవాలు, ర్యాలీలలో లక్ష్మణ్‌కుమార్ పాల్గొని మొక్కులు చెల్లించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు బుర్ర రామలు గౌడ్, ఒరుగల శ్రీనివాస్, సంధి మల్లారెడ్డి, చాట్ల భాస్కర్, సర్పంచ్ రవినాయక్, ఎంపీటీసీ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.